
# విశ్వాసంగల నోవహు శిక్షించబడకుండా దేవుడు రక్షించాడు

## బాప్తిస్మముపై బోధ కూడావుందునది

పిల్లల వయసులు మరియు అవసరాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకోండి.

దేవుని వాక్యం చదివి, ప్రార్థించడం ద్వారా మిమ్మల్ని మీరు సిద్ధపర్చుకోండి. ఆదికాండము 6, 7, 8 అధ్యాయాలు చదివి జలప్రళయం గూర్చి ప్రాముఖ్యమైన అంశాలను తెలుసుకొండి.



క్రింది విషయాలు కనుక్కోండి...

- 6:5-9లో నోవహు ఎటువంటి వ్యక్తియో కనుక్కోండి.
- దేవుడు తాను సృష్టించిన మానవులను ఎందుకు నాశనం చేశాడో 6:5-7 నుండి తెలుసుకోండి.
- ఒక పెద్ద ఓడను నిర్మించమని దేవుడిచ్చిన ఆజ్ఞకు నోవహు ఎలా స్పందించాడో 6:13-22లో చూడండి.
- నోవహు కుటుంబంతో పాటుగా ఇంకా వేటిని దేవుడు ఓడలోకి తెచ్చాడో 7:8-9లో చూడండి.
- జలప్రళయం తర్వాత నోవహు చేసిన ఏ పని దేవున్ని సంతోషపర్చిందో 8:14-22లో చూడండి.

నోవహు మరియు జలప్రళయం గూర్చిన కథను చెప్పండి. దీని కొరకు ఒక ఎదిగిన బిడ్డను సిద్ధపర్చవచ్చు.

నోవహు వివిధ జంతువులను ఓడలోకి పంపించిన విధానాన్ని నాటికగా ప్రదర్శించండి. ఈ నాటికను ఆరాధన సమయంలో పెద్దల ముందు ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి. నాటిక కొరకు సిద్ధపడడంలో పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు తోడ్పడేలా చూడండి.

- నోవహు ఓడలోకి పంపించిన కొన్ని జంతువుల పేర్లను పిల్లలు చెప్పాలి (ఆవులు, గొఱ్ఱెలు, కోతులు, పెద్ద పులులు, కుక్కలు, పిల్లులు, గాడిదలు, కంగారూలు మొ॥నవి.
- ఇద్దరేసి పిల్లలు ఏ జంతువులా నటించాలో ముందుగా నిర్ణయించుకోవాలి. (అంటే రెండు కుందేళ్ళు, రెండు కోతులు, రెండు పిల్లులు, రెండు కుక్కలు....అలాగన్న మాట)
- ఈ పిల్లలు నడిచే విధానం మరియు అరిచే అరుపును బట్టి మిగిలిన పిల్లలు ఆ జంతువులేమిటో గుర్తించాలి. (సింహాలు గర్జిస్తాయి, కుక్కలు మొరుగుతాయి, గాడిదలు ఓండ్రపెడతాయి ఆ విధంగా మిగిలిన జంతువుల అరుపులను కూడా అనుకరించాలి. కొమ్ములు ఉండే జంతువులైతే చూపుడు వేళ్ళతో తలమీద కొమ్ములున్నట్టుగా అభినయించాలి).
- ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి నోవహు పాత్ర ధరించి, జంతువులన్నింటిని ఓడలోనికి పంపించాలి. జంతువులన్ని రెండు, రెండు చొప్పున రావాలి. నోవహు వాటితో ఇలా అనాలి. “త్వరగా ఓడలోకి వెళ్ళండి” పెద్ద జలప్రళయం రాబోతుంది.”
- జంతువులన్నీ జతలు జతలుగా వెళ్ళేటప్పుడు మోకాళ్ళ మీద, చేతుల మీద నడుస్తూ వెళ్ళాలి. ఒకవేళ కుందేళ్ళు, కంగారూలైతే గెంతుతూ వెళ్ళొచ్చు. ఏనుగులైతే వంగినడుస్తూ ఒక చేతిని తొండంలా అటూ ఇటూ ఊపాలి.

పిల్లలు తాము అనుకరించే జంతువుల పటాలను గీయాలి. పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయ పడాలి.

పాఠం మొదటి బాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను పిల్లలనడగాలి.


- నోవహు మరియు జంతువుల కథను పెద్దల కొరకు ప్రదర్శించునప్పుడు, పెద్దవారైన అతిధులు ఆ జంతువులు ఏమైయున్నవో గుర్తించునట్లుండవలెను, మరియు పెద్దవారిని కొన్ని ప్రశ్నలు పిల్లలు అడుగునట్లు వీలుకల్పించండి.

నీటిమీద ఉన్న ఓడ పటాన్ని పిల్లలు గీయాలి.

- విశ్వాసులమైన మనలను దేవుడు యేసుక్రీస్తు ద్వారా మన పాపం నుండి ఎలా రక్షిస్తాడో ఈ ఓడ ఏ విధంగా వివరిస్తుందో చెప్పమని పిల్లలనడగాలి. యేసు ఎన్ని రకాలుగా ఓడను పోలి ఉన్నాడో చెప్పమనాలి.

నోవహును గూర్చి మరియు ఓడను గూర్చి ఒక కవితను లేదా పాటను వ్రాయండి. పిల్లలు దానిని చదివి లేదా పాడి ఇంట్లో తమ తల్లిదండ్రులకు, మరియు ఆరాధన సమయంలో పెద్దలకు వినిపించాలి.

క్రింది ఇవ్వబడిన జంతువుల పటాలను పిల్లలకు చూపించి ఆ విధంగా పటాలు గీయమని చెప్పండి ఇవికాక వారు తమ కిష్టమైన ఇతర జంతువుల పటాలైనా గీయవచ్చు.



**కవిత :** కీర్తన 32:1,3,5 మరియు 7వ వచనాలను నలుగురు పిల్లలు ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున కంఠతా చెప్పాలి.

“తన అతిక్రమములకు పరిహారము నొందినవాడు తన పాపమునకు ప్రాయశ్చిత్తమునొందినవాడు ధన్యుడు.”

“నేను మౌనినైయుండగా దినమంతయు నేను చేసిన నా ఆర్తధ్వని వలన నా ఎముకలు క్షీణించినవి.”

“నా దోషమును కప్పుకొనక నీ యెదుట నా పాపము ఒప్పుకొంటిని”

“నా దాగుచోటు నీవే, శ్రమలో నుండి నీవునన్ను రక్షించెదవు. విమోచనగానములతో నీవు నన్ను ఆవరించెదవు.”

**కంఠత వాక్యం :** అపొస్తలుల కార్యములు 2:38

**పెద్ద పిల్లలు** ఒక చిన్న కథ వ్రాయవచ్చు.

- ఒక పిల్లవాన్ని అతని చెడ్డ స్నేహితులు దొంగ తనం చేయడానికి రమ్మని బలవంతం చేసిన కథను వ్రాయండి.

- ఒక దుకాణం నుండి వస్తువులు దొంగిలించడానికి రమ్మని వారతన్ని బలవంతపెట్టినప్పుడు అతడు తిరస్కరిస్తాడు వారు కోపంగా అతన్ని తిడుతూ వెళ్ళిపోతారు. వారు దుకాణంలో దొంగతనం చేయడానికి ప్రయత్నించినప్పుడు పోలీసులు వారిని పట్టుకొని జైలులో వేస్తారు.
- అప్పుడా పిల్లవాడు వారిని చూడడానికి వెళ్తూ వారికి భోజనం తీసుకొని వెళ్తాడు.

ఈ కథకు పిల్లలు మిగిలిన వివరాలు కలిపి తమ కిష్టమైనట్టుగా కథను ముగించవచ్చు. అయితే, పాపం శిక్షించబడాల్సి ఉండగా యేసు మనలను దేవుని శిక్ష నుండి ఏ విధంగా రక్షిస్తాడో కథ వివరించాలి.

**ప్రార్థన :** తండ్రీ! మేము నిన్ను స్తుతిస్తున్నాము. (నోవహును అతని భార్యాబిడ్డలను రక్షించినట్టుగా) దేవుని న్యాయమైన శిక్ష నుండి నీవు మాకు క్షేమదాయకమైన రక్షణ నిచ్చావు. యేసు నామంలో ప్రార్థిస్తున్నాం ఆమేన్!

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net